




# కెరటం న్యూస్

(సమాచారం ఆయుధం)






Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 209 | శుక్రవారం 01-ఆగష్టు 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర ప్రారంభం



న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం గురువారం పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. మీనాక్షి నటరాజన్ తో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. సాయంత్రం రంగారెడ్డి జిల్లా పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్రకు తరలివచ్చారు. శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్ ముందుకు సాగారు.

## ట్రంప్ చెప్పింది నిజమే.. మన ఆర్థిక వ్యవస్థను మోదీ చంపేశారు: రాహుల్ గాంధీ



న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్): ఇండియన్ ఎకానమీ డెడ్ ఎకానమీ అని యూఎస్ ప్రసిడెంట్ ట్రంప్ చెప్పింది నిజమేనని అన్నారు రాహుల్ గాంధీ. ప్రధాని మోదీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థను చంపేశారని సంచలన కామెంట్స్ చేశారు రాహుల్. మోదీనే ఎకానమీని చంపేశారని అన్నారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో ట్రంప్ చేసిన కామెంట్స్ పై మాట్లాడుతూ రాహుల్ ఈ విధంగా స్పందించారు.

## కాళేశ్వరం విచారణ నివేదికను సమర్పించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

●మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై 15 నెలల విచారణ అనంతరం నివేదికను సమర్పించిన కమిషన్ ● విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికలతోపాటు 115 మంది వాంగ్మూలాల ఆధారంగా కమిషన్ నివేదిక సిద్ధం

**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి విచారణ నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది.



## రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే మాట మీద నిలబడాలి

●పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు కీలక తీర్పు
● ఫిరాయింపులపై చారిత్రాత్మక తీర్పు ..సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..
●10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధం – కేటీఆర్



న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్): బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇది ఓ చారిత్రాత్మక తీర్పు అని అభివర్ణించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి ధన్యవాదాలు తెలిపారు.

కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు నిరూపించిందని కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు

## పార్టీ ఫిరాయింపులపై సుప్రీం తీర్పు.. మంచి పరిణామం : రామచందర్‌రావు

**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు.



## సుప్రీంకోర్టు సూచనలు మాత్రమే చేసింది: అద్దంకి దయాకర్



**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ అధికారాలను సుప్రీంకోర్టు ప్రశ్నించలేదని, కేవలం సూచనలు మాత్రమే చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సభాహక్కులు కాపాడేది కేవలం స్పీకర్ మాత్రమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందన్నారు. తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు తెలివి తక్కువగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు.

## స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే ఏం చేస్తారు..?

**ఏం చేయాలనేది న్యాయస్థానం చెప్పలేదు -ఎంపీ రఘునందన్‌రావు**



## సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు



**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన సిగాచి పరిశ్రమ ఘోర పేలుడు ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు అయ్యింది. సిగాచి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించలేదని న్యాయవాది కె.బాబూరావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది.

పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ లభించలేదని ఫిటిషన్‌లో పేర్కొన్నారు బాబూరావు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని స్పష్టం చేశారు. సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకూ అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై సీఎం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ డిమాండ్ చేశారు.

## సింగపూర్ పర్యటనతో రూ.45 వేల కోట్ల పెట్టుబడులు : మంత్రి నారా లోకేశ్



● ఏపీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పెట్టుబడులు తెస్తున్నాం ● ఆర్సెల్లార్ మిత్తల్‌తో సహా భారీ పెట్టుబడులు.. ఏపీలో డేటా సెంటర్‌లు, స్టీల్ ప్లాంట్‌లు
● టీడీపీ ప్రభుత్వంపై వైకాపా కుట్రలు: సింగపూర్‌కు ఇమెయిల్‌లు పంపి పెట్టుబడులు అడ్డుకోవడం దుర్మార్గం
● రూ.99పైసలకే భూములు ఇచ్చాం.. ఉద్యోగాలు వస్తే తప్పేంటి?: లోకేశ్

## మూడు నెలల్లో తేల్చండి



న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్): తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చారు సీజేఐ గవాయ్. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన తీర్పు రిజర్వ్ చేశారు జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.

### న్యాయ నిపుణులతో చర్చిస్తాం



న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్): ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో గురువారం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారాయన. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు.

'సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీం కోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా" అని అన్నారాయన.

### ● స్పీకర్ కు డెడ్ లైన్

●ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు.. ●ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి ముప్పు ● ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలి– స్పీకర్‌కు గడువు విధించిన ధర్మాసనం
●'ఆపరేషన్ సక్సెస్ – పేషెంట్ డైడ్' మాదిరిగా ప్రజాస్వామ్యం కాకూడదు: ఫిరాయింపులపై సుప్రీం హెచ్చరిక



# కాళేశ్వరం విచారణ నివేదికను సమర్పించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

మొదటి పేజీ తరువాయి

కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు వెంటనే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# సింగపూర్ పర్యటనతో రూ.45 వేల కోట్ల పెట్టుబడులు: మంత్రి నారా లోకేశ్

**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** సింగపూర్ పర్యటన విజయవంతమైందని, ఐదేళ్లలో రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. తాము ఎంవోయూలు చేయట్లేదని, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు పెట్టాలని జూమ్‌కాల్ ద్వారా ఆర్సెల్లార్ మిత్తల్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్లు ఏపీలో ఏర్పాటు కాబోతున్నట్లు వెల్లడించారు.

“2019–24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు. అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది. ఆ దేశ ప్రభుత్వం చెప్పే మాటలు వినకుండా గత ప్రభుత్వం ఒప్పందాలను రద్దు చేసింది. పారదర్శకతలో సింగపూర్ అగ్రస్థానంలో ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్ర వేశారు. అమర్‌రాజా, లులు సహా పలు కంపెనీలను జగన్ తరిమేశారు. కానీ, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, ఏపీకి చంద్రబాబు ఉన్నారు. ఐటీ పటంలో విశాఖను పెట్టాలని నిర్ణయించుకున్నాం.

హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం

ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా టీసీఎస్‌కు ఎకరా రూ.99పైసలకే భూమి కేటాయించాం. దీనిపై వైకాపా నేతలు కోర్టుకెళ్లారు. తక్కువ ధరకు భూముల్ని మేం హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం. ఉద్యోగాలు వస్తాయని రూ.99పైసలకే భూములు ఇస్తున్నాం. అందులో తప్పేంటి?వైకాపా తెచ్చిన పెట్టుబడులకంటే మా ప్రభుత్వం 14 నెలల్లో తెచ్చిన పెట్టుబడులే ఎక్కువ.

పెట్టుబడులు రాకుండా ఈ–మెయిల్ పంపించారు

ఏపీకి పెట్టుబడులు రాకుండా సింగపూర్ అధికారులకు మురళీ కృష్ణ అనే వ్యక్తి ఈ–మెయిల్ పంపించారు. రేపోమాపో ఏపీలో ప్రభుత్వం మారిపోతుందని అందులో పేర్కొన్నారు. మురళీకృష్ణకు వైకాపా నేతలతో సంబంధాలున్నాయి. పెట్టుబడుల కోసం తమిళనాడులో డీఎంకే, ఏఐడీఎంకే కలిసికట్టుగా పనిచేస్తాయి. ఏపీలో మాత్రం పెట్టుబడులు రాకుండా కంపెనీలకు వైకాపా లేఖ రాస్తుంది. ఇలా లేఖలు పంపితే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారు?ఇలా చేస్తే నష్టపోయేది తెలుగువారే”అని మంత్రి లోకేశ్ అన్నారు.

# మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర ప్రారంభం

**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం గురువారం పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. మీనాక్షి నటరాజన్ తో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. సాయంత్రం రంగారెడ్డి జిల్లా పరిగిలో పాదయాత్ర ప్రారంభించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్రకు తరలివచ్చారు. శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తూ మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్ ముందుకు సాగారు. పాదయాత్ర పూర్తైన తర్వాత రాత్రి పల్లె నిద్ర చేయనున్నారు. శుక్రవారం ఉదయం శ్రమదానం చేసిన అనంతరం మధ్యాహ్నం పార్టీ నేతలతో భేటీ అవుతారు. అదేరోజు మెదక్ జిల్లా అందోల్ లో సాయంత్రం పాదయాత్ర కొనసాగుతుంది. ఉదయం అక్కడే శ్రమదానం చేసిన తర్వాత.. ఆగస్టు 2న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో, 3న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్?లో, 4న కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పాదయాత్ర చేపట్టనున్నారు.జులై 31 గురువారం నుంచి ఆగస్టు 4 వరకు మొదటి విడత జనహిత పాదయాత్ర ఉంటుంది. ఆగస్టు 4న ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌లో సమావేశం ఉంటుంది. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో కార్యక్రమాలు ముగిశాక రెండో విడతగా పాదయాత్ర, శ్రమదానాలు ఆగస్టు 8 నుంచి యథావిధిగా కొనసాగుతాయని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు.

# న్యాయ నిపుణులతో చర్చిస్తాం



**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో గురువారం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారాయన. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు.

‘సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీం కోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా” అని అన్నారాయన.

ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక గురువారం ఇచ్చిన తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్నికైన ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. “సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు” అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# మూడు నెలల్లో తేల్చండి


మొదటి పేజీ తరువాయి

సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వివరాలు..

‘పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలి. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉంది. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారు.’ అని తీర్పులో స్పష్టం చేసిన ధర్మాసనం.

‘స్పీకర్ అలా వ్యవహరిస్తూనే రాజ్యాంగపరమైన రక్షణని పొందలేరు. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ నోటీసు జారీ చేయడం దురదృష్టకరం. ‘ఆపరేషన్ సక్సెస్– పేషెంట్ డైడ్’ అన్న సూత్రం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు’ అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు



**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం రేపిన సిగాచి పరిశ్రమ ఘోర పేలుడు ప్రమాదంపై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలు అయ్యింది. సిగాచి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించలేదని న్యాయవాది కె.బాబూరావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో సిగాచి పరిశ్రమ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది.

పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ లభించలేదని ఫిటిషన్‌లో పేర్కొన్నారు బాబూరావు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని స్పష్టం చేశారు. సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకూ అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై సీఎం ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న సంభవించిన ఘోర పేలుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని పిటిషనర్ కోరారు.

ప్రమాద సమయంలో పరిశ్రమలో 143మంది కార్మికులు ఉన్నారని సిగాచి పరిశ్రమ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొందని ఆయన తెలిపారు. అయితే, వాస్తవానికి 163 మంది కార్మికులు ఉన్నారని సెక్యూరిటీ గేటు వద్ద ఉన్న రిజిస్టర్లు, సీసీటీవీ రికార్డులు ధృవీకరిస్తున్నాయని వెల్లడించారు. గల్లంతైన 8 మంది కార్మికులకు సంబంధించి వారి మృతదేహాలు లభ్యం కానప్పటికీ వారిని మరణించిన వారి కిందనే ప్రకటించి పరిహారం అందించాలని కోరారు.ఈ దుర్ఘటనలో బాధితులకు పూర్తి సత్వర న్యాయం జరగాలని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని కోర్టుకు కె.బాబూరావు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం విషయంలో క్లారిటీ లేదని, విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని పిల్‌లో పేర్కొన్నారు. కాగా, సిగాచి పరిశ్రమ ఘటన తెలంగాణ రాష్ట్రం వారికే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికుల కుటుంబాలకు కన్నీటి కథలను మిగిల్చింది.

# సృష్టి ఫెర్టిలిటీ కేసు.. కల్యాణి రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలు




**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** సృష్టి ఫెర్టిలిటీ కేసులో నిందితురాలు కల్యాణి రిమాండ్ రిపోర్ట్ లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. సృష్టి ఫెర్టిలిటీ మోసాల్లో మేనేజర్ కల్యాణి కీ రోల్ పోషించినట్లు సమాచారం. అక్రమాల ద్వారా వచ్చిన ప్రాఫిట్ ను కల్పనకు డాక్టర్ నమ్రతా షేర్ చేసినట్లు గుర్తించారు. వైజాగ్ లో ని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ లో 2012లో ఏఎన్ఎం నర్స్ గా చేరిన కల్యాణి సేవలను గుర్తించి, 2020లో వైజాగ్ బ్రాంచ్ కి మేనేజర్ గా డాక్టర్ నమ్రతా అపాయింట్ చేసింది. అప్పటి నుంచి సృష్టి ఫెర్టిలిటీ లో మేనేజర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కల్యాణి.. నమ్రతా చెప్పింది చేసినందుకు కల్పనకు భారీ విల్లా గిఫ్ట్ గా ఇచ్చింది.. వైజాగ్ లోని ఓషియన్ వ్యూ అపార్ట్మెంట్ ను వినియోగించుకుంటున్న కల్యాణి.. ఆర్థిక ఇబ్బందులు కారణంగా, నమ్రతా చేసే మోసాలకు సహకరించింది.. సృష్టి ఫెర్టిలిటీ లావాదేవీల వ్యవహారాలు మొత్తం కల్యాణి చూసుకున్నట్లు రిమాండ్ రిపోర్టులో తేలింది.

అయితే, దళారులు పంపించే స్కానింగ్ రిపోర్ట్ ను ఎడిటింగ్ చేసిన కల్యాణి.. వాటిని వాట్సాప్ లో పిల్లలు లేని తల్లిదండ్రులకు పంపించేది అని రిమాండ్ రిపోర్టులో పోలీసులు ప్రస్తావించారు. ఇక, హైదరాబాద్ కు చెందిన రాజస్థాన్ దంపతులు మొదటిగా కలిసింది కల్యాణినే.. జూన్ 5వ తేదీన మగ బిడ్డకు జన్మించిన అస్సాం మహిళ.. ఆ శిశువును రాజస్థాన్ దంపతులకు కల్యాణి అప్పగించింది.. వైజాగ్ లో కల్యాణికి రాజస్థాన్ దంపతులు రూ. 2 లక్షలు చెల్లించారు. బాబుకు జాండిస్ ఉందని చెప్పి వైజాగ్ లోని లోటస్ హాస్పిటల్ లో జాయిన్ చేయాలని కల్యాణి చెప్పినట్లు సమాచారం. ఇక, నిందితులకు బెయిల్ ఇస్తే సాక్షులను తప్పుదోవ పట్టిస్తూ, సాక్షాలు తారుమారు చేసే అవకాశం ఉందని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు.

ఇక, నిందితులను కస్టడీకి ఇస్తే మరిన్ని విషయాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు కోరారు. ఈ కేసులో 39 మంది సాక్షాలను రిపోర్టులో జోడించారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ సోదాల్లో 2.37 లక్షలు స్వాధీనం చేసుకున్నాం.. ఏ3 నిందితురాలు కల్యాణి అచ్చయ్యమ్మను అదుపులోకి తీసుకొని విచారిస్తే సరోగసి మోసం విషయం ఒప్పుకుంది అన్నారు. కల్యాణి అచ్చయ్యమ్మను ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకొచ్చాం.. పోలీసుల తనిఖీల్లో దొరికినా పేషేంట్స్ కు సంబంధించిన వందల కేసు షీట్స్, రికార్డ్స్ స్వాధీనం చేసుకున్నాం.. నవజాత శిశువులను కొంటున్నా బ్యాంకు ట్రాన్సక్షన్స్ ను పోలీసులు గుర్తించారు.

# పార్టీ ఫిరాయింపులపై సుప్రీం తీర్పు.. మంచి పరిణామం: రామచందర్‌రావు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటుందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

# సుప్రీంకోర్టు సూచనలు మాత్రమే చేసింది : అద్దంకి దయాకర్

**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ అధికారాలను సుప్రీంకోర్టు ప్రశ్నించలేదని, కేవలం సూచనలు మాత్రమే చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సభాహక్కులు కాపాడేది కేవలం స్పీకర్ మాత్రమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందన్నారు. తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు తెలివి తక్కువగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు.“భారత రాష్ట్ర సమితి నాయకులు ముందు సుప్రీంకోర్టు తీర్పును చదవాలి. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలను తమ పార్టీలో విలీనం చేసుకున్న చరిత్ర కేసీఆర్‌ది. అధికారంలో ఉన్న పదేళ్లు భారత రాష్ట్ర సమితి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది. సీఎల్పీ నేతగా ఒక దళిత నేత ఉంటే సహించలేక కేసీఆర్ కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకున్నారు. కమ్యూనిస్టు పార్టీల అంతం చూడాలని కేసీఆర్ ప్రయత్నించారు. మేం ఆ పార్టీతో పొత్తు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని బతికించాం. ప్రతిపక్ష హోదా ఉన్నా అసెంబ్లీకి రాని కేసీఆర్‌పై మేం కోర్టుకు వెళ్లాలా? కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం”అని అద్దంకి దయాకర్ అన్నారు.

# ట్రంప్ చెప్పింది నిజమే.. మన ఆర్థిక వ్యవస్థను మోదీ చంపేశారు: రాహుల్ గాంధీ

**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** ఇండియన్ ఎకానమీ డెడ్ ఎకానమీ అని యూఎస్ ప్రసిడెంట్ ట్రంప్ చెప్పింది నిజమేనని అన్నారు రాహుల్ గాంధీ. ప్రధాని మోదీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థను చంపేశారని సంచలన కామెంట్స్ చేశారు రాహుల్. మోదీనే ఎకానమీని చంపేశారని అన్నారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో ట్రంప్ చేసిన కామెంట్స్ పై మాట్లాడుతూ రాహుల్ ఈ విధంగా స్పందించారు.

భారత ఆర్థిక వ్యవస్థ నాశనం కావడానికి కారణాలను వెల్లడించారు రాహుల్. మోదీ హయాంలో సహచరుల కోసం తీసుకున్న నిర్ణయాలు.. అదే విధంగా ఎకానమిక్ పాలసీల కారణంగా ఆర్థిక వ్యవస్థ నాశనం అయ్యిందని మండిపడ్డారు. ఇండియన్ ఎకానమీ నాశనం కావడానికి ముఖ్యమైన 5 పాయింట్లను రాహుల్ రైజ్ చేశారు. అవి.

మోదీ–అదానీ ఫ్రెండ్‌షిప్

డీమానిటైజేషన్, జీఎస్టీ

ఇండియాలో తయారీ పేరున అసెంబుల్ చేయడం

సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు (MSME) లను నాశనం చేయడం

రైతులను అణచివేయడం

ట్రంప్ చేసిన వ్యాఖ్యలు:

ఇండియాపై 25 శాతం టారిఫ్స్ విధిస్తామని ప్రకటించిన ట్రంప్.. ఈ సందర్భంగా ఇండియన్ ఎకానమీ గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా రష్యాతో స్నేహం కోరుకుంటోందని.. కానీ రష్యా లాంగే ఇండియన్ ఎకానమీ కూడా డెడ్ ఎకానమీ అని అన్నారు. ఈ రెండు దేశాలు పతనమైన ఆర్థిక వ్యవస్థలను కలిసి మరింత కిందికి తీసుకెళతాయని అయితే దానిని తాను అస్సలు పట్టించుకోనంటూ వ్యాఖ్యానించారు.

# స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే ఏం చేస్తారు..?

## ఏం చేయాలనేది న్యాయస్థానం చెప్పలేదు

## ఎంపీ రఘునందన్రావు



**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మెదక్ ఎంపీ రఘునందన్రావు స్వాగతించారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు 3 నెలల వ్యవధిలో స్పీకర్ సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. మూడు నెలల వ్యవధిలో స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే ఏం చేయాలనేది తీర్పులో చెప్పలేదన్నారు. ఒకవేళ నిర్ణయం తీసుకోకపోతే ఇది కార్యనిర్వాహక, శాసనవ్యవస్థ, న్యాయ వ్యవస్థల మధ్య ఓ సంఘర్షణగా చూడాల్సి వస్తుందనే విషయాన్ని స్పీకర్, కోర్టులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదేరోజు మాలేగావ్ పేలుడు కేసులో ముంబయి ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును సైతం బీజేపీ స్వాగతిస్తోందన్నారు. యూపీఏ–1 ప్రభుత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ ఈ దేశంలో కొత్త చరిత్ర సృష్టించాలని ప్రయత్నం చేశారని విమర్శించారు. అధికారంలో ఉన్నాం కాబట్టి ఆధారాలు లేకున్నా ఇష్టం వచ్చినట్లుగా కేసులు పెట్టారని ఆరోపించారు. నాటి అధికారులు చేసిన దుర్మార్గపు ప్రయత్నాన్ని కోర్టు కొట్టివేసిందన్నారు. ఈ దేశంలోని హిందువులను టెర్రరిస్టులుగా చూపాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించిందని మండిపడ్డారు.

# రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే మాట మీద నిలబడాలి

**న్యూస్ డెస్క్, 31 జూలై (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇది ఓ చారిత్రాత్మక తీర్పు అని అభివర్ణించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి ధన్యవాదాలు తెలిపారు.

కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు నిరూపించిందని కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సందర్భంగా పాంచ్ న్యాయం పేరుతో పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే తాను చెప్పిన నీతులకు కట్టుబడి ఉండాలని సవాల్ విసిరారు కేటీఆర్. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదన్నారు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై గురువారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. ఏళ్ల తరబడి పిటిషన్లను పెండింగ్‌లో పెట్టడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. తాజా తీర్పుతో స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# అక్టోబర్ కల్లా 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి కావాలి

## జియో థర్మల్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ల ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేయండి

## సింగరేణి వ్యాపార విస్తరణ చర్యల సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం

**సింగరేణి, 31 జూలై (కెరటం న్యూస్):** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ల పనులు వచ్చే అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయాలని, టెండర్ పనులు ఖరారైన మరో 137 మెగా వాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం వెంటనే ప్రారంభించి ఏడాదిలోగా పూర్తిచేయాలని, తద్వారా మొత్తం 504 మెగావాట్ల సోలార్ సామర్థ్యం సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం సింగరేణి భవన్ లో ఆయన సింగరేణి చేపట్టిన సోలార్ పవర్, ఇతర వ్యాపార విస్తరణ చర్యలపైన లోతుగా సమీక్షించారు. సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, పనులు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని, లేనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏజెన్సీలను, పర్యవేక్షక అధికారులను ఆయన హెచ్చరించారు. సింగరేణి సంస్థ రామగుండంలో చేపట్టనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలపై సానుకూల నివేదిక వచ్చిన నేపథ్యంలో, ప్లాంటు నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల చర్యలు అతివేగంగా పూర్తి చేయాలని కోరారు. ఈ ప్లాంట్ పూర్తయితే రోజుకు 5 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని, తద్వారా సింగరేణి సంస్థకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున జియో థర్మల్ విద్యుత్తుకు మణుగూరు ప్రాంతంలో అవకాశం ఉందని నివేదికలు తెలుపుతున్నాయని, ఓఎన్జీసితో కలిసి ఇక్కడ అతి పెద్ద ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే చర్చలు నడుస్తున్న నేపథ్యంలో, ఉమ్మడిగా ప్లాంట్ ఏర్పాటుకు తక్షణమే సన్నాహాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఓపెన్ కాస్ట్ గనుల డంపులపైన పవన విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుకు అధ్యయనం త్వరగా పూర్తిచేయాలన్నారు. అలాగే మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనితో పాటు ఇతర ఓపెన్ కాస్ట్ గనుల్లో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలపై కూడా అధ్యయనం జరపాలని, నివేదికలు వెంటవెంటనే రూపొందించాలని, దీనికోసం అధికారులు ప్రత్యేక దృష్టితో, అంకితభావంతో పని చేయాలని మరోసారి తెలియజేశారు. రాజస్థాన్ రాష్ట్రంలో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ వారితో కలిసి అక్కడ 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఇప్పటికే ఒప్పందం కుదిరిన నేపథ్యంలో త్వరలోనే ఒక ఉన్నత స్థాయి అధికారుల బృందం అక్కడికి వెళ్ళనున్నదని తెలిపారు. ఏమైనప్పటికీ పనుల పట్ల అలసత్వం పనికిరాదని, చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి. సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, జీఎం (సిడిఎన్) ఎస్డీఎం సుభాని, జీఎం (సి.పి.పి.) ఎ.మనోహర్. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరంజీవులు, పవర్ ప్రాజెక్ట్స్ శాఖ అధిపతి విశ్వనాథరాజు ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.





# 79వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకల నిర్వహణపై సమీక్ష



**కొత్తగూడెం, 31 జూలై (కెరటం న్యూస్):** సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు నిర్వహించ తలపెట్టిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లు చేయు విషయమై జిఎం(పర్సనల్), వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ సి జి.వి.కిరణ్ కుమార్ గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్), వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ ఛాంబర్ నందు కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ%డ%ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు. ఈ సంధర్భముగా జిఎం (పర్సనల్), వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ సి జి.వి.కిరణ్ కుమార్ 79వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లును చేయాలని సంబంధిత కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ అండ్ ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులను ఆదేశించారు. సింగరేణి పాఠశాలల, కళాశాలల విధ్యార్థులు, సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి, తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అదే విధముగా హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమయిన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్), వెల్ఫేర్ అండ్ ఆర్ సి జి.వి.కిరణ్ కుమార్ తో పాటు, జిఎం (ఈ అండ్ ఎం) ఎం. రామనాథం, ఏజిఎం(ఈ అండ్ ఎం) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్)లు కేసా నారాయణ రావు, కే.అజయ్ కుమార్, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, ఏసిఎంఓ ఎం.ఉషా, డిజిఎం (ఎఫ్ అండ్ ఏ) దామోదర్, ఎస్ ఈ (ఈ అండ్ ఎం) రామ శేషయ్య, డివై.పిఎం లు కే.సునీల్ కుమార్, కే.శివ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, ఎస్ఈ(సివిల్) పి.రాజేంద్ర ప్రసాద్, మేనేజర్ (ఫారెస్ట్రి) ఆర్బి డేవిడ్ అభిలాష్, ఏఈ(సివిల్) బి.క్రాంతి, జూనియర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, ఇతర పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

## ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి

## సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి



**కొత్తగూడెం, 31 జూలై (కెరటం న్యూస్):** సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం(ఆర్టిఐ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్, పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. జిల్లాకు విచ్చేసిన కమిషనర్లకు ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, ఇతర కమిషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు. 136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో



ప్రజలకు జవాబు దారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం మరియు పారదర్శకతకు సార్ధకత చేకూరుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తుల ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సిటిజన్ షార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సరైన కారణాలు చూపించకుండా ఆర్టిఐ యాక్ట్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించకూడదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అధికారులందరూ బాధ్యతగా తీసుకొని త్వరితగతిన తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు. సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లో నైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌర సమాచార అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు. జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 3న పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక



**కొత్తగూడెం, 31 జూలై (కెరటం న్యూస్):** వరంగల్లో ఆగస్టు 3న ఆదివారం మధ్యాహ్నం 1:30 నుండి రాష్ట్ర పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి దూలం నటరాజ్, ప్రచార కార్యదర్శి మాటేటి విశాల్ పిలుపునిచ్చారు. వేదికకు హాజరయ్యే వాళ్ళు తప్పకుండ వధూవరులు పోస్ట్ కార్డు సైజ్ ఫొటోతో పాటు బయోడేటాతో సహా హాజరు కావాలని పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం ములుక శ్రీనివాస్ 9704360703 ను సంప్రదించాలని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వరంగల్ జిల్లాలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ , రత్న హొటల్ ఎదురుగా , హనుమాన్ టెంపుల్ లేన్ , పోచమ్మమైదాన్ వద్ద వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# గ్రామాల్లో అపరిశుభ్రతను తలపిస్తున్న వీధులు

## మురుగనీటి నిల్వల్లో నాట్లు వేసి నిరసన

## సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న వేళ నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వయంత్రాంగం

## అధికారుల చర్యలు శూన్యం

## అపరిశుభ్రతతో తలపిస్తున్న గ్రామాలు



**అన్నపురెడ్డిపల్లి, 31 జూలై (కెరటం న్యూస్):** మండల పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని, గురువారం కెసిఆర్ కాలనీలోసిమెంటు రోడ్డుపై నాటు వేసి నిరసన వ్యక్తం చేసిన సిపిఐ(యం)మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సిమెంటు రోడ్డు అంత బురద మయంగా మారి గ్రామ ప్రజలు రోడ్డు మీద నడవలేకపోతున్నారు.గ్రామ ప్రజలతో కలసి రోడ్డు పై నాటు వేయడం జరిగింది కనీసం పారిశుధ్య పనులు కూడా అధికారాలు చేపట్టడం లేదని చిన్నపాటి వర్షాలకు కూడా రోడ్డు మీద నీరు నిల్వ చేరి దోమలు విమరితంగా పెరిగిపోతున్న బ్లీచింగ్ కూడా చల్లడం లేదని వెంటనే పారిశుధ్య పనులు చేపట్టి గ్రామ ప్రజలు ఆరోగ్యం కాపాడాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ మురళి ఈరమయ్య ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు ప్రకటన..

## వైభవ్ సూర్యవంశీకి చోటు



స్పోర్ట్స్ న్యూస్ ,31 జూలై (కెరటం న్యూస్): భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత అండర్-19 జట్టును ప్రకటించింది. జట్టు కమాండ్ బాధ్యతలను మరోసారి కెప్టెన్ ఆయుష్ మాత్రేకు అప్పగించారు. విహాన్ మల్హోత్రాను వైస్-కెప్టెన్‌గా నియమించారు. ఇంగ్లాండ్ పర్యటనలో అద్భుతంగా రాణించిన ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని కూడా జట్టులో స్థానం సంపాదించాడు. ఈ పర్యటన సెప్టెంబర్ 21 నుంచి ప్రారంభమై అక్టోబర్ 10 వరకు కొనసాగుతుంది. భారత్- ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో మూడు వన్డేలు, రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడనుంది. ఇటీవల, ఇంగ్లాండ్ పర్యటనలో భారత అండర్-19 జట్టు అద్భుతంగా రాణించింది. ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్‌లో, భారత్ ఇంగ్లాండ్‌ను 3-2 తేడాతో ఓడించగా, రెండు యూత్ టెస్టులు డ్రా అయ్యాయి. నాల్గవ వన్డేలో, సూర్యవంశీ, విహాన్ సెంచరీలతో రాణించారు. భారత్ మొదట బ్యాటింగ్ చేసి 363 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలుచుకుంది.

వన్డే తేదీలు: సెప్టెంబర్ 21, సెప్టెంబర్ 24, సెప్టెంబర్ 26

నాలుగు రోజుల మ్యాచ్ తేదీలు: సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు, అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 10 వరకు

భారత అండర్-19 జట్టు: ఆయుష్ మ్హాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్వాన్ష్ సింగ్ (వికెట్ కీపర్), ఆర్.ఎస్. అంబరీష్, కనిష్క్ చౌహాన్, నమన్ పుష్పక్, హెనిల్ పటేల్, డి. దీపేష్, కిషన్ కుమార్, అన్మోల్జిత్ సింగ్, ఖిలాన్ పటేల్, ఉద్ధవ్ మోహన్, అమన్ చౌహాన్.

స్టాండ్‌బై ప్లేయర్స్: యుధాజిత్ గుహ, లక్ష్మణ్, బికె కిషోర్, అలంకృత్ రాపోల్, అర్నాబ్ బుగ్గ.

# అది ఫైనల్ అయినా సరే..

## బహిష్కరించేవాళ్లమే : ఇండియన్ ఛాంపియన్స్!



స్పోర్ట్స్ న్యూస్ ,31 జూలై (కెరటం న్యూస్): పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌తో ఏ స్థాయిలోనూ క్రికెట్ ఆడకూడదని టీమ్‌ఇండియా మాజీలు గట్టిగా చెప్పారు. అయితే, వరల్డ్ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్ టోర్నీలో పాక్‌తో రెండు మ్యాచుల్లో తలపడే పరిస్థితి ఎదురైంది. ఒకటి లీగ్ స్టేజ్‌లో కాగా.. రెండోది సెమీస్. ఇండియా ఛాంపియన్స్ మాత్రం నిస్సంకోచంగా పాక్‌తో మ్యాచ్‌లను రద్దు చేసుకుంది. భారత్ సెమీస్‌ను బహిష్కరించడంతో పాక్ ఫైనల్‌కు చేరుకుంది. ఈక్రమంలో తాము ఒకవేళ టైటిల్ పోరుకు అర్హత సాధించి అక్కడా పాక్ ప్రత్యర్థిగా వచ్చినా ఇదే నిర్ణయం తీసుకొనేవాళ్లమని ఇండియా ఛాంపియన్స్ ప్లేయర్లు పేర్కొన్నారు.

“మేం పాకిస్థాన్‌తో ఆడటం లేదు. మాకు ఎప్పుడైనా సరే దేశం ముఖ్యం. నేషన్ కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకొనేందుకు సంకోచించం. భారత జట్టు సభ్యులుగా మేం ఎప్పుడూ గర్వపడుతూనే ఉంటాం. ఎలాంటి పరిస్థితుల్లోనూ మా దేశాన్ని ఎప్పటికీ నిరాశపరచం. మేం సెమీస్‌కు చేరుకున్న తర్వాత మ్యాచ్‌ను రద్దు చేసుకున్నాం. ఒకవేళ ఫైనల్‌కు చేరి అక్కడా పాక్ ప్రత్యర్థిగా ఎదురైనా సరే ఇదే నిర్ణయానికి కట్టుబడి ఉంటాం. మేమంతా ఒకే మాటపై నిలబడతాం” అని ఇండియా ఛాంపియన్స్ ఆటగాడొకరు తెలిపారు.

ఇప్పుడు ఇక ఆసియా కప్‌పై..

మాజీ క్రికెటర్లే పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకోవడంతో.. ఇప్పుడు అందరి దృష్టి ఆసియా కప్ పై పడింది. యూఏఈ వేదికగా ఆసియా కప్ జరగనుందని ఇప్పటికే ఏసీసీ వెల్లడించిన సంగతి తెలిసిందే. టీమ్‌ఇండియా ఎలా అంగీకరించిందని విమర్శలూ వచ్చాయి. ఇప్పుడు డబ్ల్యూసీఎల్‌లో మ్యాచ్‌లను రద్దు చేసుకోవడంతో.. ఆసియా కప్‌లోనూ భారత్ పాల్గొనవద్దనే డిమాండ్లు ఎక్కువయ్యాయి. ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తున్న పాకిస్థాన్‌తో ఎలాంటి క్రీడా సంబంధాలు పెట్టుకోవద్దని సూచనలు చేశారు. మరి బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. ఎందుకంటే కేంద్ర మంత్రి ఒకసారి తాము ఐసీసీ టోర్నీలకు ఎలాంటి అభ్యంతరం చెప్పమని అన్నారు. అయితే, భారత అభిమానులు మాత్రం అసలు పాక్‌తో ఆడొద్దని కోరుతున్నారు. ఒకవేళ ఆసియా కప్ రద్దు అయితే ఆ ప్రభావం వచ్చే ఏడాది పొట్టి కప్ పైనా పడే ప్రమాదం లేకపోలేదు. అప్పుడు ఆర్థికంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మరిన్ని కష్టాలను ఎదుర్కోవాల్సిందే.

# క్యాస్టింగ్ కౌచ్ వలన పెద్ద ఆఫర్‌లు కోల్పోయా.. ‘రామాయణం’ నటి ఇందిరా కృష్ణన్



మూవీ న్యూస్, 31 జూలై (కెరటం న్యూస్): ప్రముఖ బాలీవుడ్, టీవీ నటి ఇందిరా కృష్ణన్ క్యాస్టింగ్ కౌచ్‌పై సంచలన ఆరోపణలు చేసింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. తన కెరీర్‌లో ఎదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాలపై పంచుకుంది. తాను నో చెప్పడం వలన పెద్ద పెద్ద సినిమాలు కోల్పోయాను అంటూ నటి చెప్పుకొచ్చింది. ఇందిరా మాట్లాడుతూ.. ముఖ్యంగా సౌత్ ఇండస్ట్రీలో నాకు ఇలాంటి అనుభవాలు ఎదురయ్యాయి. కొన్ని ప్రాజెక్ట్‌లలో తాను హీరోయిన్‌గా ఎంపికైనప్పటికీ కమిట్‌మెంట్ అడిగినందుకు నేను నో చెప్పడం వలన ఆ సినిమాలలో అవకాశం కోల్పోయాను. నేను నా టాలెంట్‌ను అమ్ముకోవడానికి వచ్చాను కానీ.. నన్ను అమ్ముకోవడానికి కాదు అంటూ వారికి గట్టిగా సమాధానం చెప్పి వచ్చాను. కొన్ని సార్లు ఈ మనం మాట్లాడే మాటలు కఠినంగా అనిపించినా కూడా చెప్పాల్సింది చెప్పేయాలి. అప్పుడే ముందుకు వెళ్లగలుగుతాం. అయితే సినిమాలలో క్యాస్టింగ్ కౌచ్ ఇబ్బందులు ఎదుర్కోన్న తర్వాతే తాను టెలివిజన్ రంగంలోకి వెళ్లాను. అక్కడ ఇలాంటి సమస్యలేం కనిపించలేదంటూ ఇందిరా కృష్ణన్ చెప్పుకోచ్చింది.

ఇందిరా కృష్ణన్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం బాలీవుడ్ నుంచి వస్తున్న ‘రామాయణం’ చిత్రంలో కౌసల్య పాత్ర నటిస్తుంది. ఈ సినిమాకు దంగల్ ఫేం నితేష్ తీవారీ దర్శకత్వం వహిస్తుండగా.. ణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. కన్నడ స్టార్ హీరో యష్ రావణుడిగా నటిస్తున్నాడు.

# ‘వార్2’ నుండి రోమాంటిక్ సాంగ్ రిలీజ్..



మూవీ న్యూస్, 31 జూలై (కెరటం న్యూస్): బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే “వార్ 2”. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీట్ వచ్చేసింది.

వార్ 2 నుంచి ‘ఊపిరి ఊయలగా’ అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీకి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ స్టైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో వార్ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.

# నెట్‌ఫ్లిక్స్ చేతికి ‘కింగ్‌డమ్’ ఓటీటీ రైట్స్

మూవీ న్యూస్, 31 జూలై (కెరటం న్యూస్): స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. జెర్సీ వంటి ఎమోషనల్ డ్రామా తర్వాత గౌతమ్ తిన్ననూరి స్పై యాక్షన్ జానర్‌లో సినిమా చేయడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.




భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటించిన ఈ చిత్రంలో సత్యదేవ్, మలయాళం నటుడు వెంకీటేశ్ కీలక పాత్రల్లో నటించారు.

ఖుషి, లైగర్, ఫ్యామిలీ స్టార్ వంటి బ్యాక్‌టూ బ్యాక్ ఫ్లాప్‌ల తర్వాత ఎలాగైన హిట్టు కొట్టాలనే కసితో విజయ్ దేవరకొండ ఈ సినిమా చేశాడు. అయితే నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మార్నింగ్ షోల నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. చాలా రోజుల తర్వాత టాలీవుడ్‌లో కొత్త సినిమా వచ్చిందని ప్రేక్షకులు కామెంట్లు పెడుతున్నారు. ముఖ్యంగా గౌతమ్ డైరెక్షన్, స్క్రీన్ ప్లే, అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్.. విజయ్, సత్యదేవ్ యాక్టింగ్ సినిమాకు ప్లస్ అయ్యాయని కామెంట్లు పెడుతున్నారు అభిమానులు. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ దక్కించుకున్నట్లు తెలుస్తుంది. భారీ మొత్తంలో ఈ సినిమా హక్కులను నెట్‌ఫ్లిక్స్ టేక్ ఓవర్ చేసినట్లు సమాచారం. ఈ సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌కి దాదాపు 50 రోజులు పట్టవచ్చని సమాచారం.